# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** దక్షిణ ధ్రువాన్ని చేరిన మొదటి మహిళా ఐపీఎస్‌గా ఎవరు ఘనత సాధించారు? (2002 ఉత్తర్ ప్రదేశ్ ఐపీఎస్ క్యాడర్‌కు చెందిన ఈమె ప్రస్తుతం డెహ్రాడూన్‌లో ఐటీబీపీ డీఐజీగా విధులు నిర్వహిస్తున్నారు.)

1) నితీష పాటిల్ 2) నీతూ అగర్వాల్ 3) అపర్ణ కుమార్ 4) స్వాతి కేల్కర్

**2.** కేంద్ర గణాంక సంస్థ (సీఎస్ఓ) గత ఏడాది మార్చి 31న విడుదల చేసిన నివేదిక ప్రకారం 2014 - 15 నుంచి 2017 - 18 వరకు దేశంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) సగటున 7.2 శాతం వృద్ధిరేటు నమోదు చేయగా, వ్యవసాయ రంగం ఏటా ఎంత శాతం మాత్రమే వృద్ధిని అందుకుంది?

1) 2.3% 2) 2.5% 3) 2.7% 4) 2.9%

**3.** లోక్‌సభ ఎన్నికలు 2019ని భారత ఎన్నికల సంఘం ఏ నినాదంతో నిర్వహిస్తోంది?

1) దేశ్ కా మహాత్యోహార్ 2) దేశ్ కా మహా ఉత్సవ్

3) దేశ్ కా మహా మేళా 4) దేశ్ కా మహా సమ్మేళన్

**4.** 2019 లోక్‌సభ ఎన్నికల్లో 50% వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్న విపక్షాల పిటిషన్‌పై సుప్రీంకోర్టు 2019, ఏప్రిల్ 8న కీలక ఆదేశాలు వెలువరించింది. దీని ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఎన్ని పోలింగ్ బూత్‌లలో ఉన్న వీవీప్యాట్ స్లిప్పులను ఈవీఎంలతో సరిపోల్చాల్సి ఉంటుంది? (ప్రస్తుతం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఒక పోలింగ్ బూత్‌లో నిక్షిప్తమైన ఓట్లతో వీవీప్యాట్ స్లిప్పులను లెక్కిస్తున్నారు.)

1) 3 2) 5 3) 10 4) 15

**జవాబులు:** 1-3, 2-2, 3-1, 4-2.

## అంతర్జాతీయం

**1.** కఠిన శిక్షలతో కూడిన ఇస్లామిక్ షరియా చట్టాలు 2019, ఏప్రిల్ 3 నుంచి ఏ ఆగ్నేయాసియా దేశంలో అమల్లోకి వచ్చాయి? (కొత్త చట్టాల కింద అత్యాచారం, పురుషుల మధ్య స్వలింగ సంపర్కం, దోపిడీ, ప్రవక్త మహ్మద్‌ను అవమానించడం లాంటి నేరాలకు మరణశిక్ష వర్తిస్తుంది.)

1) బ్రూనే 2) ఇండోనేషియా 3) మయన్మార్ 4) మలేషియా

**2.** కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రతిష్ఠాత్మక గ్లోబల్ టీచర్స్ ప్రైజ్ - 2019ను కెన్యా ఉపాధ్యాయుడు పీటర్ తాబిచి గెలుచుకున్నారు. ఈయన ప్రతి నెల తన ఆదాయంలో 80 శాతం మొత్తాన్ని పేద విద్యార్థుల అవసరాలు తీర్చేందుకే వెచ్చిస్తున్నారు.

బి) 'ఛేంజింగ్ లైవ్స్ త్రూ ఎడ్యుకేషన్' అనే ట్యాగ్‌లైన్‌తో సేవలు అందిస్తోన్న వార్కే ఫౌండేషన్ 2015 నుంచి ఏటా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. విజేతకు 10 లక్షల డాలర్లు అందిస్తారు.

సి) గుజరాత్‌కు చెందిన నటి, మిస్ ఇండియా టైటిల్ విజేత (1979), లైఫ్ స్కిల్స్ ఉపాధ్యాయిని స్వరూప్ రావల్ 2019లో ఈ పురస్కారం కోసం పోటీపడిన టాప్ 10 ఫైనలిస్టుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఈమె ప్రముఖ నటుడు పరేష్ రావల్ భార్య.

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, బి, సి 4) అన్నీ

**3.** భవిష్యత్‌లో యుద్ధ రంగంలో సైనికులకు సాయపడే రోబోల కోసం కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు ఏ దేశం ప్రకటించింది?

1) జర్మనీ 2) అమెరికా 3) ఫ్రాన్స్ 4) చైనా

**4.** ఏ దేశ సైన్యం అయిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా అధికారికంగా ప్రకటించింది?

1) ఇరాక్ 2) ఉత్తర కొరియా
3) ఇరాన్ 4) దక్షిణ కొరియా

**5.** అజర్‌బైజాన్‌లోని షంకీర్‌లో ఇటీవల ముగిసిన వుగర్ గషిమోవ్ స్మారక చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వారు?

1) మాగ్నస్ కార్ల్‌సన్, నార్వే 2) డింగ్ లిరెన్, చైనా
3) అలెగ్జాండర్ గ్రిస్చుక్, రష్యా 4) విశ్వనాథన్ ఆనంద్, భారత్

**6.** గూగుల్ తొలిసారిగా తన వాణిజ్య డ్రోన్ డెలివరీ సదుపాయాన్ని ఏ దేశంలో ప్రారంభించింది?

1) ఫ్రాన్స్ 2) ఆస్ట్రేలియా 3) బ్రిటన్ 4) రష్యా

**జవాబులు:** 1-1, 2-4, 3-2, 4-3, 5-1, 6-2.

## రాష్ట్రీయం

**1.** ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ (ఐసీఐడీ) ఆధ్వర్యంలో 2019 సెప్టెంబరులో ఇండోనేషియాలోని బాలిలో జరిగే అంతర్జాతీయ సదస్సులో ఏ రాష్ట్ర ఇరిగేషన్ విధానాలను చర్చించేందుకు అవకాశం లభించింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) కేరళ 4) తమిళనాడు

**2.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాల్లో మెకనైజ్డ్, మోటారు బోట్ల ద్వారా అన్ని రకాల చేపల, రొయ్యల వేటను 2019 ఏప్రిల్ 15 నుంచి ఎప్పటివరకు నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. (చేపల, రొయ్యల సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించడం, వాటి జనాభా పెరుగుదలను ప్రోత్సహించి సముద్ర మత్స్య సంపద సుస్థిరతను సాధించడం కోసం ఏటా ఈ కాలంలో నిషేధం విధిస్తారు.)

1) మే 14 2) జూన్ 14 3) జులై 14 4) ఆగస్టు 14

**3.** 2019 ఏప్రిల్ 11న తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అతిచిన్న పోలింగ్ కేంద్రంగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన మేటిగూడ గ్రామం ఏ జిల్లాలో ఉంది (ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో కేవలం 69 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు)

1) భద్రాద్రి కొత్తగూడెం 2) జయశంకర్ భూపాలపల్లి
3) కొమురం భీమ్ ఆసిఫాబాద్ 4) జోగులాంబ గద్వాల

**4.** కేంద్రం తాజాగా ప్రకటించిన ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2018 - 19 వార్షిక ప్రగతి నివేదిక ప్రకారం దేశంలో సూక్ష్మ సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పథకం అమల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు వరుసగా ఎన్నో స్థానాల్లో నిలిచాయి?

1) 1, 4 2) 2, 6 3) 1, 8 4) 3, 10

**5.** కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రముఖ కవి, రచయిత, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ కె.శివారెడ్డికి 2018కి గాను ప్రతిష్ఠాత్మకమైన సరస్వతీ సమ్మాన్ సాహితీ పురస్కారాన్ని కేకే బిర్లా ఫౌండేషన్ ప్రకటించింది.

బి) 2016లో శివారెడ్డి రాసిన 'పక్కకు ఒత్తిగిలితే' అనే కవితా సంపుటిని పురస్కారానికి ఎంపిక చేశారు.

సి) ఈ అవార్డుకు ఎంపికైన తొలి తెలుగు కవి శివారెడ్డి. ఈ పురస్కారం కింద ప్రశంసాపత్రంతోపాటు రూ.15 లక్షల నగదు అందజేస్తారు.

డి) 1943 ఆగస్టు 6న గుంటూరు జిల్లాలో జన్మించిన శివారెడ్డి ఐదు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి 3) ఎ, బి, సి 4) అన్నీ

**జవాబులు:** 1-2, 2-2, 3-3, 4-3, 5-4.

## ఇతరాలు

**1.** ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)లో షేర్లకు యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా దరఖాస్తు చేయడానికి సంబంధించిన తొలి దశ గడువును సెబీ ఎప్పటివరకు పొడిగించింది?

1) 2019 ఏప్రిల్ 30 2) 2019 మే 31

3) 2019 జూన్ 30 4) 2019 జులై 31

**2.** 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు దేశంలోని సుమారు అన్ని ప్రాంతాలకు సందేశాలు చేరేలా 19 రాష్ట్రాల్లో ప్రయాణించే ఏ రైళ్లను 2019 మార్చి 29న భారతీయ రైల్వేతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది?

ఎ) కేరళ ఎక్స్‌ప్రెస్ బి) హిమసాగర్ ఎక్స్‌ప్రెస్

సి) హౌరా ఎక్స్‌ప్రెస్ డి) గౌహతీ ఎక్స్‌ప్రెస్

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, డి 4) అన్నీ

**3.** కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) దేశీయంగా తయారుచేసిన ఆరు ధనుష్ శతఘ్నులను 2019 ఏప్రిల్ 8న జబల్‌పూర్‌లోని గన్ క్యారేజీ ఫ్యాక్టరీలో జరిగిన కార్యక్రమంలో ఆయుధ కర్మాగార బోర్డు (ఓఎఫ్‌బీ) భారత సైన్యానికి అందజేసింది.

బి) 155 ఎంఎం ✕ 45 క్యాలిబర్ కలిగిన దీర్ఘశ్రేణి శతఘ్నులను దేశీయంగా రూపొందించడం ఇదే మొదటిసారి. ఇవి 38 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదిస్తాయి.

సి) 114 ధనుష్ శతఘ్నుల కోసం భారత సైన్యం ఇటీవల ఆర్డ్‌నెన్స్ ఫ్యాక్టరీ బోర్డు (ఓఎఫ్‌బీ)కి ఆర్డరిచ్చింది. ఇందులో భాగంగా రూపొందించిన తొలి ఆరింటిని సైన్యం తాజాగా స్వీకరించింది.

డి) ఓఎఫ్‌బీ ఛైర్మన్ సౌరభ్ కుమార్.

1) ఎ మాత్రమే 2) ఎ, బి 3) ఎ, బి, సి 4) అన్నీ

**4.** ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) భారత విభాగానికి నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?

1) విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నే 2) జవహర్ వడివేలు

3) మన్మోహన్‌దాస్ పాటిల్ 4) శ్రీవర్ధన్ గోయెంకా

**5.** ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

(హోమియోపతి వైద్య విధాన ఆవిష్కర్త డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్‌రిక్ శామ్యూల్ హనీమాన్ జయంతిని ప్రపంచ హోమియోపతి దినోత్సవంగా నిర్వహిస్తున్నారు)

1) ఏప్రిల్ 10 2) ఏప్రిల్ 12 3) ఏప్రిల్ 14 4) ఏప్రిల్ 16

**6.** 2019-20 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ ఎంత శాతంగా నమోదవ్వచ్చని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది? (2018-19 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటును ప్రపంచ బ్యాంకు 7.2 శాతంగా అంచనా వేసింది)

1) 7.1% 2) 7.3% 3) 7.5% 4) 7.7%

**జవాబులు:** 1-3, 2-4, 3-4, 4-1, 5-1, 6-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net